# ‘హరితహారం’ దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- ఊరూరాహరి తోత్సవం
- ఉత్సాహంగా దశాబ్దిఉత్సవాలు



మరికల్‌లో మొక్క నాటుతున్న ప్రజాప్రతినిధులు



దామరగిద్దలో మొక్క నాటుతున్న ప్రజాప్రతినిధులు



మాగనూర్ పోలీస్‌స్టేషన్‌లో మొక్కలు నాటిన ఎస్సై మల్లేశ్



కొల్లూరులో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు



నర్వలో మొక్క నాటుతున్న ఎంపీపీ జయరాములుశెట్టి

మక్తల్‌టౌన్, జూన్ 19: రాబోయే తరానికి చక్కటి భవిష్యత్‌ను అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహార కార్యక్రమం దేశానికే ఆదర్శంగా మారిందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో మక్తల్ మండలంలోని సంగంబండ చిట్టెం నర్సిరెడ్డి బాలెన్సింగ్ రిజర్వాయర్ ఇరిగేషన్ భూమిలో ఏర్పాటు చేసిన సంపద వన సముదాయంలో ఎమ్మెల్యే చిట్టెం పండ్ల మొక్కలను విద్యార్థులతో కలిసి నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టెం మాట్లాడుతూ.. ప్రతిమనిషి జీవనాధారంలో గాలి, నీరు ముఖ్యమైనవన్నారు. అంతరించిపోతున్న వనసంపదను కాపాడాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ 2018లో ప్రతిష్టాత్మకమైన హరితహారం కార్యక్రమంతో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో కృష్ణ జింకల అలజడి ఎక్కువగా ఉన్నందున కృష్ణ మండలంలోని ముడుమాల్‌లో ప్రభుత్వ భూమి సర్వేనెం.192, 194లో 224ఎకరాల్లో వన సంపదను ఏర్పాటు చేసి, జింకలను అక్కడ వదిలే ఆలోచనలో ఉన్నామని తెలిపారు. అంతకుముందు మక్తల్ పీఏసీసీఎస్ ఆవరణలో ఎమ్మెల్యే చిట్టెం మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీపీసీ మాజీ చైర్మన్ దేవరి మల్లప్ప, ఎంపీపీ వనజ, రేంజ్ ఆఫీసర్ నారాయణ్‌రావు, అటవీశాఖ అధికారులు నీలేశ్, నవీన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ దత్తు, ఎంపీటీసీ బలరాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అమరేందర్‌రెడ్డి, శ్రీహరి, ఆంజనేయులు, నేతాజీ, ఈశ్వర్, బండారి శేఖర్, విద్యార్థులు ఉన్నారు.

### మొక్కలే ప్రాణాధారం

ఊట్కూర్, జూన్ 19 : మొక్కలే జీవ కోటికి ప్రాణాధారమని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. జూనియర్ కళాశాల మైదానంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటి వాటికి నీళ్లు పోశారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఎల్లాగౌడ్, ఎంపీడీవో కాళప్ప తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణ మండలంలో..

కృష్ణ, జూన్ 19: మండలకేంద్రంతోపాటు గుడేబల్లూర్, మురహరిదొడ్డి, హిందూపూర్‌లో సోమవారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పోలీస్‌స్టేషన్, రహదారుల వెంట మొక్కలు నాటారు. ఎంపీపీ పూర్ణిమపాటిల్, సర్పంచులు రాధామహదేవ్, దేవేంద్రప్ప, మహదేవమ్మ ఆధ్వర్యంలో హరితోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



పీఏసీసీఎస్ కార్యాలయం వద్ద మొక్క నాటుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

### నర్వ మండలంలో..

నర్వ, జూన్ 19: మండలకేంద్రంలోని దవాఖాన ఆవరణలో ఎంపీపీ జయరాములుశెట్టి వైద్యసిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీణావతి, ఎంపీడీవో రమేశ్‌కుమార్, డాక్టర్ కేశవులుతోపాటు తదితరులున్నారు.

### జాతీయ రహదారిపై హరితోత్సవం

మాగనూర్, జూన్ 19: మండల కేంద్రంలోని జాతీయ రహదారి మధ్యలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మొక్కలు నాటారు. మాగనూర్ మండల వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు 1030మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే చిట్టెం మండల శివారులోని కేజీబీవీ ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీపీ శ్యామలమ్మ, వైస్ ఎంపీపీ తిప్పయ్య, పీఏసీసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ రాజు, తాసీల్దార్ అమీర్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎంపీవో జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### దామరగిద్ద మండలంలో..

దామరగిద్ద, జూన్ 19: మండలకేంద్రంతోపాటు ఉడ్మల్‌గిద్ద, విఠలాపూర్, ఎల్సాన్‌పల్లి, చాకలివారిపల్లి, బాపన్‌పల్లిలో సోమవారం హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ నర్సప్ప ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖాన ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ భీమయ్యగౌడ్, పీఏసీసీఎస్ అధ్యక్షుడు ఈదప్ప, సర్పంచ్ ఆశమ్మ, ఎంపీవో రామన్న తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

మరికల్, జూన్ 19: ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ సురేఖారెడ్డి అన్నారు. సోమవారం హరితోత్సవంలో భాగంగా కిష్టపల్లి రహదారిపై మొక్కలు నాటారు. మండలంలోని ప్రతి గ్రామంలో సర్పంచులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, సర్పంచ్ గోవర్ధన్, ఎంపీటీసీలు సుజాత, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

ధన్వాడ, జూన్ 19: మొక్కల సంరక్షన అందరి బాధ్యత అని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు వాహిద్ అన్నారు. సోమవారం హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా గున్‌ముక్ల, యాంనోనిపల్లి, కొండాపూర్‌లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో గున్‌ముక్ల సర్పంచ్ చంద్రప్ప, ఎంపీటీసీ సుధీర్ కుమార్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి నర్సింహారెడ్డి, ఏంనోనిపల్లి సర్పంచ్ భారతి, ఎంపీడీవో సద్గుణ, ఎస్సై రమేశ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### కోస్గి మండలంలో..

కోస్గి, జూన్ 19: మండలంలోని నాచారం, బోగారంలో సోమవారం హరితోత్సవం నిర్వహించారు. ఎంపీపీ మధుకర్‌రావు, జెడ్పీటీసీ ప్రకాశ్‌రెడ్డి మొక్కలు నాటారు. అనంతరం ఆయా పంచాయతీల్లో కార్యదర్శులు, సర్పంచులు మొక్కలునాటి హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష, కమిషనర్ శశిధర్ మొక్కలు నాటారు.



పులిమామిడిలో..



కర్ని పీహెచ్‌సీలో మొక్క నాటుతున్న సిబ్బంది



ఉజ్జెల్లి పాఠశాలలో..



కోస్గిలో మొక్క నాటుతున్న చైర్‌పర్సన్



గున్ముక్లలో మొక్కలు నాటుతున్న దృశ్యం



వడ్వాట్‌లో..

# పర్యావరణాన్ని కాపాడుకుందాం

నారాయణపేట రూరల్, జూన్19: మానవ మనుగడకు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని జెడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మ అన్నారు. సోమవారం అటవీశాఖ ఆధ్వర్యంలో ఏక్లాస్‌పూర్ ఏకోపార్క్‌లో హరితోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్‌పర్సన్‌తోపాటు కలెక్టర్ శ్రీహర్ష హాజరై 9వ విడుత హరితహారం ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాలు, రోడ్లకిరువైపులా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అనంతరం కలెక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ.. హరితహారం కార్యక్రమంతో 2019నుంచి 2022 వరకు కోటీ20 లక్షల మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరం 23లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించినట్లు పేర్కొన్నారు. డీఆర్డీఏ పరిధిలో 280, అటవీశాఖ పరిధిలో 10 నర్సరీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోనే జాజాపూర్‌లో నాటిన మొక్కలు రాష్ట్రస్థాయిలో గుర్తించినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేసి క్రమంతప్పకుండా పౌష్టికాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో వీణావాణి, సర్పంచ్ జమునాబాయి, మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, జిల్లా అధికారులు వేణుగోపాల్, జ్యోతి, మురళి, జాన్‌సుధాకర్, శివప్రసాద్, నాగేందర్, ఎంపీటీసీలు రాంరెడ్డి, శేఖర్, జెడ్పీ కోఆప్షన్ తాజుద్దీన్, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.



ఎకో పార్కులో మొక్కలు నాటుతున్న జెడ్పీచైర్‌పర్సన్ వనజమ్మ, కలెక్టర్ శ్రీహర్ష

## తెలంగాణ వచ్చాకే పల్లెలకు మహర్దశ

రాజాపూర్, జూన్ 19 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే పల్లెలకు మహర్దశ వచ్చిందని డీసీఎంఎస్ జిల్లా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తిర్మలాపూర్‌లో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పారిశుధ్య పనులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుశీల, ఎంపీడీవో లక్ష్మీదేవి, సర్పంచ్ మహేశ్వరి, మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్, మాజీ సర్పంచ్ రామకృష్ణాగౌడ్, పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్, ఉపసర్పచ్ శంకర్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు పుల్లారెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## డ్రోన్ టెక్నాలజీపై అవగాహన సదస్సు

పాలమూరు, జూన్ 19 : జేపీఎన్‌సీఈలో సోమవారం రోజు నుంచి 5 రోజులు ఐఐఐటీడీఎం కర్నూల్ ఆధ్వర్యంలో డ్రోన్ టెక్నాలజీపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఐఐఐటీడీఎం డైరెక్టర్ ప్రొఫెసర్ డీవీఎల్ఎన్ సోమయాజులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణలో భాగంగా విద్యార్థులు డ్రోన్ తయారీకి విడి భాగాలను అమర్చడం, విడదీయడం, ఎగురవేయడం నేర్చుకుంటారని తెలిపారు. డ్రోన్ టెక్నాలజీ కోసం కేంద్రం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందన్నారు. కార్యక్రమంలో జేపీఎన్‌సీఈ కళాశాల చైర్మన్ రవికుమార్, కళాశాల కార్యదర్శి వెంకటరామారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ సుజీవన్‌కుమార్, కర్నూల్ ఐఐఐటీఐ ప్రొఫెసర్లు, టెక్నీషియన్ వెంకటయ్యబాబు, కళాశాల పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన భవనానికి స్థలం కేటాయించాలి

మహ్మదాబాద్, జూన్ 19 : మండల కేంద్రంలో గిరిజన భవనానికి స్థలం కేటాయించాలంటూ గిరిజన నాయకులు పరిగిలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సోమవారం వారు మాట్లాడుతూ మండలంలో గిరిజన భవనానికి స్థలాన్ని కేటాయిస్తే మండల గిరిజనులకు లబ్ధి చేకూరుతుందన్నారు. దీనికి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి స్పందిస్తు స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు గోపాల్, పాండు, ప్రభు, పాండు, శంకర్, సూర్య, నీలేశ్, లోక్యా, పాల్గొన్నారు.

## విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 19 : జిల్లా కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహాన్ని అధికారికంగా ఏర్పాటు చేస్తామని మూడా చైర్మన్ గంజి వెంకన్న, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు కిషోర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో విలేకరుతో మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గణేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిలు, సంఘం నాయకులు ఆశన్న, పరమేశ్, బాలరాజ్, వెంకటయ్య, ప్రదీప్ పాల్గొన్నారు.